


చాలాకాలం క్రితం—అనగా, అనగనగా రోజుల్లో,

తలదాచుకోను పైమీద చూరు, మొలదాచుకోను బట్టా, ఆకలి దాచుకోను పట్టెడన్నం, అది తినడానికి పుట్టెడాకలి ఉన్న ప్రతివాడూ హాయిగానూ నిశ్చింతగానూ ఉన్న రోజుల్లో—

ఆశనిబట్టిగాక, శక్తినిబట్టి గడించాలని చూసిన రోజుల్లో—

తెల్లనివన్నీ పాలూ, నల్లనివన్నీ నీళ్లూ అని మంచికే తప్ప వంచనకై ఎవరూ చెప్పని రోజుల్లో—

తెల్లనివన్నీ పాలని, నల్లనివన్నీ నీళ్ళని నమ్మి చెడని రోజుల్లో—

ఓ గ్రామంలో రతి మన్మధుల్లాంటి భార్యాభర్తలిద్దరు చిలకాగోరింకలల్లె అన్యోన్యంగా ఎదటివాళ్ళకి కన్నులపండువగా వుండేవారు; వారికి కన్నులపండువగా చక్కదనాల చుక్క—అపరంజి బొమ్మ—ఒక్కగా నొక్క కూతురు.

ఆ ముగ్గురికీ ఒకరంటే ఒకరికి వల్లమాలిన ప్రేమా, అనురాగమూనూ—తాహాతుకి మించిన ఆశల్నీ ఊహ కందించకుండా, వున్నదే పదివేలనీ, అది చాలనీ భావించి, పరస్పరం వున్న అనురాగమూ, ఆపేక్ష అనే కరగని ఆస్తి గలవారై వాళ్లు నిండుగా కాలం వెళ్ళబుచ్చేవారు.




ఇలా వుండగా ఓ రోజున ఆ గేస్తు, పనిమీద పట్నానికి వెళ్ళవలసిన అవసరం వచ్చింది. ఆ రోజుల్లో పట్నం ప్రయాణమంటే ఈ రోజులా ఓ రోజులో అయేది కాదు. ప్రయాణానికి బోలెడు సన్నాహం వుండేది. కొన్నిరోజులే అయినా, భర్తకి దూరంగా వుండాల్సివస్తుందన్న ఆలోచన రాగానే భార్యకు ఒళ్లు ఝల్లుమంది. కళ్ళనీళ్లు నిండాయి. ఇల్లాలి కన్నీరు పైమీది బట్టతో ఒత్తి బుజ్జగించాడు భర్త. క్షేమాన వెళ్ళి క్షేమాన రండి అంది అర్ధాంగి.

జాగ్రత్తగా వెళ్ళి, వేళ తప్పక, మూడోనాటికి తిరిగివస్తానని చేతిలో చెయ్యివేసి ధైర్యం చెప్పాడు భర్త. ధైర్యంగావుంటే పట్నంనించి చక్కని బహుమతి తెస్తానన్నాడు. తడికళ్లతో నవ్విన భార్య ముఖం మళ్లీ ఓమారు చూచి, కూతుర్ని ముద్దాడి, బయులుదేరాడు.

పట్నంలో పని చక్కబెట్టుకున్నాక నాలుగు వీధులూ తిరిగి చూశాడు. పెద్దపెద్ద భవంతుల్నీ, దుకాణాల్నీ, జనాన్నీ చూసి విస్తుపోయాడు. ఇవన్నీ తను ఇంటికెళ్లాక వర్ణిస్తూంటే తన భార్య విశాలమైన కళ్లు ఇంకా ఎంత పెద్దవవుతాయో ఆలోచించుకుంటూ శ్రమ లేకుండా ఇల్లు చేరాడు.

అతను వస్తానన్న రోజున ఆ యిల్లాలు భర్త కిష్టమైన వంటా పిండివంటా చేసి, అతనికి ప్రీతిపాత్రమైన చీర సింగారించుకుని, ముద్దుల కూతుర్ని ముస్తాబుచేసి, మాలక్ష్మిలా గుమ్మంలో నుంచుంది. బుజాన పెద్దమూటతో వస్తున్న భర్త కంటికానగానే ఆమె ముఖం దీపంలా వెలిగింది. తండ్రినీ, తండ్రి తెచ్చిన బొమ్మల్నీ చూసుకుని కూతురు సంతోషంతో ఉప్పొంగిపోయింది.

పట్నం విశేషాలన్నీ చెప్పాక అతను ఓ చిన్నకర్ర పెట్టెతీసి భార్యకిస్తూ "ఇదుగో అమ్మాయ్-నీ బహుమతి. నీఅంత చక్కనిదీని. అద్దంఅంటారు" అన్నాడు.

ఆమె పెట్టె తెరిచి చూసింది. దానిలో చదునుగా నున్నగా గుండ్రంగా వున్న దుక్కలాటి రేకు వంటి వస్తువుంది. అందుమీద ఓ వంకి వంకీపువ్వుల నగిషీ చెక్కివుంది. ఈ వంక నున్నగా, అందులోకి తొంగిచూస్తున్న ఇల్లాలి చెంపల్లా తేటగా, కాంతివంతంగా మెరిసిపోతోంది. దాన్నీ దాని అందాన్నీ చూసి ఆమె మురిసిపోయింది. అందులోకి తొంగిచూసేవరకూ ఆమె కనులు సంభ్రమాశ్చర్యాలతో వెలిగాయి. ఆ అద్దంలోంచి పదారువన్నెల పైడిబొమ్మ-ముద్దులగుమ్మ తననిచూసి నవ్వింది. "ఎవరో ఈ చిన్నది" అన్నట్లు ఓరకంట భర్తవంక చూసి అంతలోనే తిరిగి అద్దంలోకి తొంగిచూసి పొంగిపోతున్న ఇల్లాల్ని చూసుకొని మరింత ఉప్పొంగిపోయాడు భర్త.

'ఏం కనబడుతోం దేవిటి?" అన్నాడు విలాసంగా నవ్వుతూ.

'ఎంతో చక్కటి ఆవిడ నావేపే చూస్తోంది. నాతో ఏదో మాట్లాడుతున్నట్లు పెదిమలు కదులుతున్నాయి. నవ్వుతోంది. అరే! సరిగా నేను కట్టుకున్న చీరలాటిదే కట్టుకుంది నమ్మండి. ఇదిగో ఓ మారు మీరు చూడండి' అంటూ అందివ్వబోయింది.

'అందమైన వెర్రి మొహమా! అందులో నీకు కనిపించేది నీ మొహమేనే. పట్నంలో తా మేలావుంటారో చూసుకోడానికి ప్రతివారికీ ఈలాటి అద్దం వుంటుంది. మనపల్లెటూళ్లోనే ఇంతవరకూ ఈ అద్దం అంటే ఏమిటో ఎరగరు' అన్నాడు.

భర్త తెచ్చిన కానుకకి భార్య ఎంతగానో సంతోషించింది. మొదటి రోజుల్లో వుండుండి, ఉలికిపడి ఆ

## కథలాటి కథ

మా బాబాయి చాలా హాస్యగాడు. ఆయనకు పాటలంటే మహాపిచ్చి. ఎంతసేపూ నాన్నగారి ఫిడేలు దగ్గర పెట్టుకుని వచ్చీరాని సంగీత సాధనచేస్తూ ఉండేవాడు. అన్నానికి పిలిచినా రాడు. నీళ్ళుపోసుకోడు. వేళకి ఏవనీ చూసుకోడు.

ఒకరోజున రాత్రి పది అవుతోంది. బాబాయి వరండాలో ఫిడేలు పెట్టుకుని 'రఘుకులతిలక' అని ఏదో పాట సాధనచేస్తున్నాడు. మా బాబాయికి పద్ధని మిదేళ్ళుంటాయిఅంతే — పాపం చిన్నప్పటినుంచీ సంగీతం పిచ్చి-ఆ పిచ్చికొద్దీ ఇలా వాయిస్తుండే సరికి నాన్నకు భలే కోపం వచ్చింది. ఆ కోపంతోనే వెళ్ళి మా బాబాయి పిలక గట్టిగా పట్టుకుని 'లే, ముందు ఇక్కడినించి, విధవమొహాతా నువ్వూను పోవింద' అని నాన్న గదమాయించాడు. (మా బాబాయికి తల నిండా కురుపులుంటే గుండు చేయించుకుని పిలకకూడా పెట్టుకున్నాడు లెండి.) అప్పటికి బాబాయికి లేవబుద్ధిపుట్టలేదు. ఇటు బుర్ర మంటెక్కుతోంది. ఆ పాడేపాట ఆపకుండానే, "రఘుకులతిలక ఓరే వదలర పిలక" అని పాడటం మొదలు పెట్టాడు బాబాయి. ఆ పాటకు మా అందరితోపాటు నాన్నకూ నవ్వు వచ్చింది. 'మొండిఘటం' అని నాన్న చక్కాపోయారు. ఇదీకథ — కథలాటికథ.

వి.సదానందం.

## గేయకథా మంజరి

### ★ స్నేహితులు ★

రామాపురమను గ్రామంలో
రామయ శివయ్యయనువారు
చిన్ననాటినుంచొక బళ్లో-
చదువుకున్న ప్రియస్నేహితులు

కాని ఇద్దరికి మతములలో
లేని పోని తగువొచ్చింది.
శివయ్య శివుడే గొప్పంటే
రామయ రాముడె గొప్పనెను.

అన్ని పనులలో మిత్రులు ఇద్దరు
అనుకూలంగా వుంటున్నా-
మతముదగ్గరే వచ్చేదీ
వతము తగాదా ఇద్దరికీ.

కొద్దిరోజులకు ఆ వూళ్లో
పెద్దఆలయం వెలిసింది!
శివయ్య ఆ గుడికట్టించీ
శివునికిచ్చె పదియకరాలు

రామయకూడా ఆ గుడి ప్రక్కనె
రామాలయాన్ని కట్టించాలని
తలపోసెనుమది; కలలేకనెను.
కలిసిరాక మందిరమే కట్టెను.

ఒకరోజున శివభక్తుల గూడి
శివయ్య ఆలయమంటపమ్ములో
రామయ భజనను వినకుండా-శివ
నామముపలుకగ మొదలిడెను.

"కైలాసేశుడు ఎద్దుమూపుపై,
వైకుంఠేశుడు పక్షీంద్రముపై-,
కెంచెకారను పల్లవు లందుకు
ఇద్దరుభక్తులు పాడసాగిరి:"

కొంత సేపటికి కాలముజోరై
అంతాచరణం అనకుండనే
కొందరు ఆదీ, అంత్యం అంటూ
హుందాగా కొనసాగెను భజన!

అల్లాగే శ్రీరామభక్తులూ
ఉల్లాసంగా భజనచేయగా
రెండుజట్టులూ పాడేపాటలో
'ఎద్దూ' 'పక్షి' మిగిలాయి!

ఇద్దరు ఈగతి పోటీపడుతూ
పెద్దగ భజనను చేస్తూవుంటే
విన్నవారు ఇది తగువేమోనని
తిన్నగ అందరుచేరి రక్కడికి.

ఇంతలోన ఆగుంపును చీల్చుకు
వింతగొల్ప నొక స్వాములవారు
వచ్చి అందరికి ప్రత్యక్షమై—
ఇచ్చిరి చక్కని ఉపన్యాసమును:

"అయ్యా! శివుడూ, సీతారాముడు
నెయ్యము నెరపుదురే కానీ-
కయ్యమ్మాడరు మీలాగా
చెయ్యరు ఒకరికి ఒకరెగ్గూ!

వారికిలేనీ ఈ భేదాలను
ఊరికె మీరే కల్పించుకొనీ
వైరంపూనుట తగునా బాబూ
వారూ, వీరూ ఒకటే" ననెను.

అంతట శివయ్య, రామయ్యా
శాంతముతో శ్రీ స్వాములవారికి
సాష్టాంగంగా పడ్డారూ-
నేస్తం చక్కగ నెరపారూ.

తదుపరి ఇద్దరు స్నేహితులూ
తమతమ భేదములను మరచీ
శివకేశవులను పూజిస్తూ
శివరామయ్యగ కీర్తి గడించిరి!

'ఆచార్య శాండిల్య'

## అమ్మ బొమ్మ

చేస్తున్న పని అట్టే వదలిపెట్టి, పెట్టె తెరచి అద్దంలో తనను చూసుకొని నవ్వేది. అలా నవ్వుకుంటూ అద్దంలో చూసుకుంటూంటే ఎంతో హాయిగా వుండేది. కాని కొద్దిరోజుల తరువాత ఇలా రోజూ తనని చూసుకుంటూ కులకడం ఏమంత బాగా లేదనిపించింది. వెంటనే ఆ అద్దం పెట్టెలో పెట్టి, మూత వేసి, కావడి పెట్టెలో బట్టల అడుగున దాచివేసింది.

ఇలా కులాసాగా కొన్నాళ్ళలోనే కొన్నేళ్ళు గడిచిపోయాయి. వారి కుమార్తె పెరిగి పెద్దదయింది. ఆ యింటి ఏలికలిద్దరికీ వయసు వాటారి చిరుచీకట్లు కమ్మనచ్చాయనిపించేవరకూ, చిదిమి దీపం పెట్టినట్లు వారి కుమార్తె మరింత అందగించి ఆ యింటికి కొత్తదీపమై కాంతులతో నింపివేసింది. చక్కదనంలో నైతేనేమి, తీరూ, సారూ, ఆ ఒద్దికా, ఆ వదనంలో నైతేనేమి, అన్నిటా ఆబాల ముమ్మూర్తులా తనను కన్న తల్లినే పోలి అద్దంలో ప్రతిబింబంలా వుండటంతో తల్లికి అద్దంమీద శ్రద్ధ పూర్తిగా నిండుకుని అమ్మాయినే చూసుకు పొంగిపోతూవచ్చింది. తలిదండ్రులంటే ఆ పిల్లకి అమితమైనభయభక్తులుండేవి. ఆగ్రామంలో పిల్లా పెద్దలందరికీ ఆమె అంటే ఇష్టమే.

అద్దం తీసి దానిలో పిల్లకి తన చక్కదనం చూపిద్దామని తల్లి ఎన్నోసార్లు ముచ్చటపడింది. కానీ ఆ అద్దం తన వయసులో పనికి ఎలా అడ్డొచ్చేదో గుర్తొచ్చేది. తన చక్కదనం తెలియగానే అమ్మాయికి గర్వం రావచ్చునని భయంవేసి ఆ ప్రయత్నం మానుకునేది.

ఆ అద్దాన్ని మాత్రం, ఆ రోజు

దాచిన చోటులోంచి తరువాత ఎవరూ కదపలేదు.

కొన్నాళ్ళకి తల్లికి జబ్బు చేసింది. నానాటికీ ఆమె చిక్కిపోసాగింది. ఆఖరి రోజులు దగ్గరకొచ్చాయని తెలుసుకుంది. తనలో భాగం అనుకొంటూన్న భర్తనూ కూతుర్నీ వదలి వెళ్ళిపోవాలన్న విషయం గుర్తుకురాగానే ఆవిడ గుండె చెరువైపోయింది.

ఆ దుఃఖం పిల్లకి ఎరుకపడితే బెంగపడుతుందని తనలోనే అణచిపెట్టుకుంది. ఆ తల్లికి మనసులో ఇంకో బెంగకూడా పట్టుకుంది. తన అదుపాజ్ఞలలో ఇంతవరకూ జాగ్రత్తగా పెరుగుతూవచ్చిన కూతురి బుద్ధులు తను లేకపోతే పెడదారిని పడతాయేమోనని దిగులు పట్టుకుంది. చాలా ఆలోచించి ఓ నిర్ణయాని కొచ్చింది. కావడిపెట్టె లోంచి అద్దంవున్న పెట్టెతీసి కూతురి చేతిలో పెట్టింది.

"తల్లీ, ఇహ నే నాట్టేకాలం వుండనని తెలుసుకదా. నేను పోయినా కూడా నువ్వు ఇన్నాళ్ళికిమల్లేనే వినయం వందనం కలదానివై వుండాలి. భయభక్తులతో మసులుకోవాలి నా ఆఖరి కోరికగా ఒక్క మాటు నా చేతిలో చెయ్యివేసి ఒక్కమాట ఇయ్యి. ప్రతిరోజూ వుదయం నువ్వు లేచినపుడు రాత్రి పడుకోబోయేముందూ ఈ అద్దంలోకి చూడు. దానిలో మీ అమ్మ కనిపిస్తుంది. ఎల్లప్పుడూ నీ దగ్గరే, నిన్ను కనిపెట్టివుంటుంది. ఎల్లప్పుడూ నువ్వు బుద్ధిమంతురాలిగా వుంటావు. నువ్వు ఏమిచేసినా అద్దంలో అమ్మకి చెప్పాలి సుమా! నా కోసం బెంగపెట్టుకోకు, నేను ఇక్కడేవుంటాను" అని చెప్పింది.

ఆ రోజు రాత్రి ఆమె ప్రాణం విడిచింది. ఆ రాత్రంతా ఆ పిల్ల ఏడ్చిఏడ్చి సొమ్మసిల్లి నిద్రపోయింది. ఉదయం లేవగానే కన్నీటిచారికలతో వున్న తన మొహం తల్లికి చూపడం ఇష్టంలేక, శుభ్రంగా మొహం కడుక్కొని నుదుట తిలకం దిద్దుకుని, దుఃఖం అణచుకుని, పెట్టెతీసి, తెచ్చిపెట్టుకున్న నవ్వుతో అద్దంలోకి చూసింది. విచిత్రం! అందులో అమ్మ నవ్వుతూ తనవంక ప్రేమతో చూస్తోంది. జబ్బుతో చిక్కిపోయిన అమ్మకాదు. చిన్నప్పుడు తనని ఒళ్ళో కూర్చోబెట్టుకుని కథలు చెప్పిన అందాల బొమ్మ. వెంటనే ఆ అమ్మాయికి విచారం పటాపంచలైపోయింది. చెప్పలేని ధైర్యం, అమ్మ తనదగ్గరే వుందన్న తృప్తీ, సంతోషంతో ఒడలంతా నిండిపోయింది. అద్దం మళ్ళీ కర్రపెట్టెలో పెట్టి మూసివేసింది.

తనుచేసిన ప్రతిపనీ, ఆడిన ప్రతిమాటా వచ్చిన ప్రతి ఆలోచనా గుర్తుంచుకుని ప్రతీఉదయమూ, ప్రతిరాత్రి అద్దంలో అమ్మకు చెప్పేది. మంచిపని చేసినపుడు ఆవిషయం తన తల్లితో, సంతోషంతో, వివరిస్తూవుంటే అద్దంలోని అమ్మ తిరిగి తన వేపుచూసి గర్వంగా నవ్వుతూ పెదిమలు కదుపుతూంటే ఆ క్షణం ఆరోజూ ఆఅమ్మాయికి పెద్దపండగలా వుండేది. ఏదైనా తప్పు చేసినపుడు దిగులుగా ఆ సంగతి చెబుతూంటే అమ్మకూడా తనవేపు విచారంగా చూసి, ఏదో అన్నట్లుండేది అది చూసి. అమ్మకీ తన పని నచ్చలేదని తెలిసి ఆ అమ్మాయి సిగ్గుతో తల వంచుకునేది. అమ్మకూడా విచారంగా తలవంచుకోడం చూసి—బాధతో విలవిలలాడిపోయేది.

ఇలాగ ప్రతీరోజూ పొద్దున్నా రాత్రీ అద్దంలో చూసి మాట్లాడుతూన్న కూతుర్ని తండ్రి ఏమిటి 'నీలో నువ్వాలా మాట్లాడుకుంటున్నావు' అనడిగాడు

"రోజూ మా అమ్మతో మాట్లాడడానికి అద్దంలో చూస్తున్నానాన్న" అందా అమ్మాయి.

(64-వ పేజీ చూడండి)

# చప్పున చెప్పుకోండి

(1) రామాయణం తెలుగులో వ్రాసిన కవయిత్రి.

(2) భారతంలో సంజయుడిలా రామాయణంలో ప్రసిద్ధుడైన రాయబారి.


(3) మలబార్‌లో 'కాలడి' అనే గ్రామముంది. దాని ప్రత్యేకత ఏమిటి?

(4) ఆంధ్రుల మొట్టమొదటి రాజధాని.

(5) రాంట్‌జన్;—ఈయన ప్రపంచానికి ఒక గొప్ప ఉపకారం చేశాడు.

(జవాబులు 64-వ పేజీలో)

# ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 9




## ఆధారాలు


### అడ్డం

3. కంచులో చేసినట్టు కనిపిస్తుందిగాని, ఎటు తిప్పినా తోడు
   ఉన్న చేకే.
5. సెమలి ఇంటిముందు పేడనీళ్లు చల్లటం.
7. కృష్ణుడు రాధతో టక్కరి మాటలాడిన ఉద్యానవనం.
8. పదరు వృత్తిరం చూస్తూ తాళం వేయవచ్చు.
9. రుచి రంగు వాసనల్లో పాతదేది?
10. ఎటుతిప్పి కొట్టినా ఎగిరేది
12. తికమకలైన చిలుక.
14. ఎటుతిప్పినా కసాయివాడే.
16 సాకేతపతి కిరీటంలో పువ్వు
18 రెండుగోడలు కలిసేచోట వస్త్రం మొళస్తుంది.
19. ముడతపడి చెల్లాచెదరైంది.
20. పద్యలక్షణం ఒక సంఖ్యమీద ఆధారపడి ఉంది.
21. అంగుళేత ఎటుచూసినా ఒకటే.
23. వినయము. ఉండడంలో మంచిది.

### నిలువు

1. పంకజం ఎంత అందమైనదైనా చుట్టూ ఇదే ఉంటుంది
2. దశైలామాలో సుందరి
3. జాగ్రత్త! ఎటుచూసినా కాళ్లో గుచ్చుకోగలదు.
4. కోటచుట్టూ ఎటుచూసినా ఉంటుంది
5. పద్యాలు రాసేవాళ్లు ముక్కా పుచ్చుకోవటం.
6. ఇళ్ళలో ఉండి అద్దె చెల్లించని పక్షి
11. చలికాలంలో ఎప్పటివలె బయటకు వచ్చేది.
13. చిన్నదేగాని పులి
14 అటైనా ఇటైనా కళ్ళకు కలిగేది
15 పోకడ కనిపించనందున ప్రయత్నం తప్పదు.
16 కాంతినికేతనములో ఉన్న కవి
17. గిన్నెలు పంకిలముకాగా కడుగవలసినది.
22. మాట
23. మొనటుగా ఉంటే దెబ్బ

## 8-వ నుడిగటుకు జవాబులు




# చదరంగం

14 వ సమస్యకు పరిష్కారం

1. రా—ఏ 4, రా—మ 4;
2. ఏ × బ.

---

## చప్పున చెప్పుకోండి

43-వ పేజీలో ప్రశ్నలకు

జవాబులు

1. కుమ్మరి మొల్ల. 2. అంగోదుడు 3. శంకరాచార్యుని జన్మస్థలం. 4. శ్రీకాకుళం. 5. ఎక్సరే యంత్రం కనుగొన్నాడు.

## అమ్మ బొమ్మ

(43-వ పేజీ తరువాయి)

అదే తన తల్లి తుదికోర్కె అని చెప్పింది.

తల్లి అంటే తన కూతురికున్న అభిమానాన్ని చూసి తండ్రి కళ్ళల్లో నీళ్ళు నిండాయి. వాత్సల్యంతో ప్రేమతో కూతుర్ని కౌగలించుకుని 'నా బంగారుతల్లే' అని తల నిమిరాడు.

అద్దం సంగతి మాత్రం చెప్పలేదు.

మరి కొన్నాళ్ళ తరువాత అసలు సంగతి తెలియగానే ఆ అమ్మాయి ఇదివరకెన్నడూ నవ్వనంత అందంగా తృప్తిగా నవ్వి, 'మా అమ్మ ఎప్పుడూ నాతోనేవుంది. కానీ ఆలాగ రోజూ అద్దంలో ఆ ముఖం చూడకుండా వున్నట్లయితే ఆవిడకి నేనంటే ఎంత ప్రేమో మరిచిపోయివుండేదాన్నేమో' అంది. ★

(జపనీస్ కథ ఆధారంగా)

తండ్రి కొడుకుతో: ఏరా బాబీ ఎందుకేడుస్తావ్. కానీ పారేసుకుంటే మళ్లీ యింకో కానీ యిచ్చానుగా—

కొడుకు: (ఏడుపు మాని) 'అది పోకుండా ఉంటే మొత్తం రెండుకాన్లు అయ్యేవి గదా అని.'

---

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.